క్లుప్తంగా

నేడు శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

మీఎం పాలెం: కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా శిల్పారామం జాతరలో శనివారం సాయంత్రం 6గంటలకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని స్థానిక పరిపాలన అధికారి రమేష్ రెడ్డి తెలిపారు. నగరానికి చెందిన సెలెబ్రిటీ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి, కృష్ణాష్టమి ప్రత్యేక గీతాల నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు.

ఉచిత బస్ పథకం ప్రారంభం



ఉచిత బస్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా

మధురవాడ: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్ పథకాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మధురవాడ ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మహిళా ప్రయాణికులకు జీరో ఫేర్ టిక్కెట్లు అందించి, వారితో కలసి ప్రయాణించారు. మధురవాడ డిపో మేనేజర్ సుధాబిందు, పంచకర్ల సందీప్, 5,7 వార్డుల కార్పొరేటర్లు హేమలత, పి.మంగమ్మ పాల్గొన్నారు.

26 మద్యం సీసాల స్వాధీనం

తగరపువలస: ఆనందపురం మండలం వేములవలస పువ్వుల మార్కెట్ వద్ద పాన్‌షాపులో మద్యం విక్రయిస్తున్న వ్యక్తి నుంచి సీఐ వాసునాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం 26 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశారు.

గణపతి ఉత్సవాలకు రాట

తగరపువలస: జీవీఎంసీ రెండోవార్డు చిల్లపేట ఎస్సీ కాలనీలో గణపతి ఉత్సవాలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో కార్తీక్, కాశీ, సుధీర్, సాయి, లోకి, తేజేష్, ప్రసాద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నిగ్ధశ్రీకి సేవా నివాళి



విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేస్తున్న రవితేజ

భీమునిపట్నం: భీమిలిలోని కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్నిగ్ధశ్రీ జయంతి సందర్భంగా శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ పాల్గొన్నారు. పేద బాలికలకు దుస్తులు, అనాథాలలకు రగ్గులు, తువ్వాళ్లు, జీవీఎంసీ ఫిషర్‌మెన్ పాఠశాలకు కంచాలు, కుర్చీలు అందించారు. ఫ్రెండ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ వారికి స్టడీ మెటీరియల్స్ కోసం రూ 10వేలు అందజేశారు. దంతవైద్య శిబిరాన్ని నిర్వహించి, అవసరమైన వారికి మెడికల్ కిట్లు అందించారు. కార్యక్రమంలో ఆర్.ఆర్.ఇంజినీరింగ్ ఎండీ శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కె.శ్రీనివాసరావు, కె.భానోజీరావు పాల్గొన్నారు.

119 మందికి వైద్య పరీక్షలు

పద్మనాభం: మండలంలోని పాండ్రంగిలో అల్లూరి సీతారామరాజు జనన గృహంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 119 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్షత్రియ యువజన సంఘం, కేర్, విజన్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో కంటి, కిడ్నీ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేశారు. కంటి వైద్య నిపుణులు యుద్ధరాజు, కేర్ ఆస్పత్రి కిడ్నీ వైద్య నిపుణుడు పెనుమత్స కృష్ణ రాజు ఈ పరీక్షలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆర్.ఎస్.డి.పి.అప్పలనరసింహరాజు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో క్షత్రియ యువజన విభాగం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గణపతి రాజు, పాండ్రంగి మాజీ సర్పంచ్ పల్లి మహేష్, ప్రశాంత్ రాజు, మహంతి అప్పల రమణ పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్‌కు కుర్చీల అందజేత



కుర్చీలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

తగరపువలస: తాటితూరు జెడ్పీ హైస్కూల్‌కు 2002–03 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు రూ.15వేల విలువైన 35 కుర్చీలను శుక్రవారం బహూకరించారు. మాజీ ఉప సర్పంచ్ పతివాడ రాంబాబు, ఆయన సోదరుడు రైల్వే ఉద్యోగి పతివాడ శ్యాంసుందర్ కలిపి రూ.6 వేల విలువైన మొక్కలను స్కూల్‌కు అందించారు. సర్పంచ్ శిరిగుడి సంతోషి పాల్గొన్నారు.

త్రివర్ణశోభితం

నీలాకాశం త్రివర్ణశోభితమైంది. స్వాతంత్య్ర దినోత్సవ వేళ వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రధాన కూడళ్లలో కనులపండువగా వేడుకలు నిర్వహించారు. మేరా భారత్ మహాన్ అంటూ నినదించారు.

తగరపువలస: స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలు అంబరాన్ని తాకాయి. భీమిలి మండలం మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కొయ్య గురయ్యరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి భీమిలి రోడ్డులో పతాకావిష్కరణ చేశారు. పలు విద్యాసంస్థలకు వెళ్లి స్వాతంత్య్ర ఫలాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. వేడుకలలో అక్కరమాని రామునాయుడు, గాడు చిన్నికుమారి లక్ష్మి, శిల్లా కరుణాకర రెడ్డి, జీరు వెంకటరెడ్డి, చేట్ల రమణ పాల్గొన్నారు.

- చిట్టివలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.శ్రీవాణి ఆధ్వర్యంలో పతాకావిష్కరణ జరిగింది.
- జీవీఎంసీ భీమిలి జోన్ 1,2 వార్డుల్లోని పలుచోట్ల జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమాలలో పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, జగుపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- ఏఐటీయూసీ, సిటు ఆధ్వర్యంలో పలు చోట్ల జాతీయ పతాకాలు ఎగరవేశారు.
- బంగ్లామెట్ట కమ్యూనిటీ హాలు వద్ద జరిగిన వేడుకలలో సోమి అప్పలరాజు, వెంపాడ వెంకటరమణ, కుమిలి సూర్యనారాయణ పాల్గొని విద్యార్థులకు స్టేషనరీ, స్వీట్లు పంపిణీ చేశారు.
- పీఎం పాలెం లుంబినీపార్కు ఎస్సీ, ఎస్టీ లే అవుట్‌లో మాతా రమాబాయి అసోసియేషన్ వేడుకలు నిర్వహించింది.
- భీమిలి మండలం దివీస్ లేబొరేటరీలో జరిగిన వేడుకలలో సంస్థ ప్రతినిధులు 9 పంచాయతీలలో 26 ప్రభుత్వ పాఠశాలలకు రూ.1.53 లక్షలు విలువైన బహుమతులు పంపిణీ చేసి, ర్యాలీ నిర్వహించారు. యువకులకు క్రికెట్ కిట్లు అందించారు. డైరెక్టర్ ఎస్.దేవేందర్, వైస్ ప్రెసిడెంట్ ఎల్వీ రమణ, హెచ్ఆర్ విభాగానికి చెందిన శ్రీనివాసరావు, విజయభాస్కరరావు, సీఎస్ఆర్ మేనేజర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆనందపురం జెడ్పీ హైస్కూల్‌లో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ శారదా ప్రియాంక



బంగ్లామెట్టపై వైఎస్సార్‌సీపీ నాయకుల పతాకావిష్కరణ

ఆనందపురం మండలంలో..

ఆనందపురం మండలంలో పలుచోట్ల ఎంపీపీ మజ్జి ప్రియాంక శారద ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకలలో మజ్జి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

- ఆనందపురం పోలీస్‌స్టేషన్‌లో జరిగిన వేడుకలలో సీఐ వాసునాయుడు పతాకావిష్కరణ చేసి విద్యార్థులకు స్వీట్లు, స్టేషనరీ పంపిణీ చేశారు.

కొమ్మాది: మధురవాడలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ వీవీఎస్ చంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మధురవాడ సాక్షి యూనిట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న బ్రాంచ్ మేనేజర్ చంద్రరావు



చిట్టివలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ..

- చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పిల్లా లక్ష్మణ్ జెండా ఆవిష్కరించారు.
- మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద జెడ్సీ కనక మహాలక్ష్మి జెండాను ఆవిష్కరించారు.

పీఎం పాలెం: ఆరో వార్డులోని 16వ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ సీహెచ్‌వీఎస్ పద్మనాభరాజు జెండా ఎగరవేశారు. విజయవాడలో నిర్వహించిన పోలీస్ పెరేడ్‌లో బెటాలియన్‌కు ప్రథమ బహుమతి రావడంతో సిబ్బందిని అభినందించారు.

- జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో డీఏవో అప్పలస్వామి జెండా ఎగరవేశారు.
- పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు.
- శిల్పారామంలో పరిపాలన అధికారి రమేష్ రెడ్డి జెండా ఎగరవేశారు. జాతర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. పాటల పందిరి సభ్యులు దేశభక్తి గేయాలు ఆలపించారు.
- స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ బాలకృష్ణ జెండా ఎగరవేశారు. ఎస్ఐ రాము పాల్గొన్నారు.

కొమ్మాది: ఎండాడ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 5, 6, 7, 8 వార్డు నాయకుల ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఆయా వార్డు అధ్యక్షులు గుడ్లపోలిరెడ్డి, పోతిన శ్రీనివాసరావు, బొట్టా అప్పలరాజు, పోతిన హనుమంతురావు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

- ఎండాడ జెడ్పీ హైస్కూల్లో వేడుకలు నిర్వహించారు. ఎండాడ జాతీయ రహదారి నుంచి రామాలయం వీధి వరకు జెండాలతో ర్యాలీ నిర్వహించారు.
- రుషికొండలోని మెరైన్ పోలీస్‌స్టేషన్‌లో అడిషనల్ ఎస్పీ మధుసూదనరావు జెండా ఆవిష్కరించారు. సీఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.
- బీచ్‌రోడ్డు సాగర్‌నగర్ ప్రభుత్వ అంధ బాలికల పాఠశాలలో జెండా ఎగరవేశారు.

పద్మనాభం: మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఎంపీపీ కంటుబోతు రాంబాబు జెండా ఎగరవేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, తహసీల్దార్ కె.ఆనందరావు, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యురాలు కంటుబోతు లక్ష్మి పాల్గొన్నారు. పద్మనాభం పోలీస్ స్టేషన్‌లో సీఐ సీహెచ్ శ్రీధర్ జెండా ఎగర వేశారు.



కృష్ణాపురంలో 150 అడుగుల ఎత్తయిన కొండపై జాతీయ జెండా ఎగురవేస్తున్న కాలనీ యువకులు



పీఎం పాలెం లుంబినీపార్కు ఎస్సీఎస్టీ కాలనీలో



ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో..

భీమునిపట్నం: ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో సంగీత్ మాథూర్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దారు రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

- జోనల్ కార్యాలయం వద్ద జెడ్సీ అయ్యప్ప నాయుడు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.
- పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాధాకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సీబీఎం మరియు బీజీఎం పాఠశాల వద్ద డిఫెన్స్‌లో పని చేసిన, చేస్తున్న పూర్వ విద్యార్థులను సత్కరించారు. సీబీఎం కరస్పాండెంట్ విజయకుమారి, బీజీఎం పాఠశాల కరస్పాండెంట్ పి.ఎస్.చంద్ పాల్గొన్నారు.
- సెయింట్ పీటర్స్ చర్చి వద్ద చర్చి సంఘ గౌరవ కార్యదర్శి సురేష్‌బాబు జెండా ఎగురవేశారు.

ఐఐఎంవీలో.. : ఆనందపురం మండలం గంభీరం ఐఐఎంవీలో డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి గీతాలాపన చేశారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు.

కొండపై జెండా

పద్మనాభం : మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన యువకులు దేశభక్తిని చాటుకున్నారు. గ్రామంలోని 150 అడుగుల ఎత్తైన కొండపైకి ఎక్కి.. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గౌరవ వందనం సమర్పించారు. ఈ సాహసోపేతమైన కార్యక్రమాన్ని పది మంది యువకులు కలిసి పూర్తి చేశారు.



బాపూజీ కళామందిరం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



ఏపీఎస్పీ 16వ పోలీస్ బెటాలియన్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న కమాండెంట్ పద్మనాభ రాజు



పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ బాలకృష్ణ



ఎండాడ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న వార్డుల అధ్యక్షులు



భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెండా వందనానికి హాజరైన మాజీ సైనికులు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ రాంబాబు, జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీవో సంగీత్ మాథూర్



జోనల్ కార్యాలయం వద్ద కార్యక్రమంలో పాల్గొన్న జెడ్సీ అయ్యప్పనాయుడు



డిఫెన్స్‌లో పనిచేసిన, చేస్తున్న వారికి సత్కారం



ఆనందపురంలోని ఐఐఎం విశాఖపట్నంలో ..

ఇస్కాన్‌లో కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభం



ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

కొమ్మాది: బీచ్‌రోడ్డు సాగర్‌నగర్ ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న వేడుకల్లో భాగంగా మొదటి రోజు శ్రీ రాధాకృష్ణులను, జగన్నాథ, బలభద్ర, సుభద్రలను వివిధ వర్ణాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. హరేకృష్ణ మహామంత్ర సంకీర్తన, శ్రీకృష్ణ లీలలపై సాంబదాస్ ప్రభూజీ ఆధ్యాత్మిక ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు. శ్రీకృష్ణ మహామంత్రంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

నేటి నుంచి త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో..

తగరపువలస: త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞానవేదిక ప్రతినిధులు శనివారం నుంచి నాలుగు రోజుల పాటు గుడివాడలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రబోధానందుని శిష్యులు మొక్క వెంకటరమణ, బోని రావణ అక్షయ్ మండపం వద్ద వివరాలు తెలియజేశారు. రోజూ మండపం వద్ద ఉదయం 7 గంటలకు, సాయంత్రం 7 గంటలకు శ్రీకృష్ణుడికి పూజలు, భగవద్గీత శ్లోకాల పఠనం, ఆచార్య ప్రబోధానందుని త్రిమత గ్రంథాలకు సంబంధించి ప్రసంగాల డీవీడీలను ప్రదర్శించనున్నట్టు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు భారీ ఊరేగింపు ఉంటుందన్నారు. వివరాలకు 96666 50000, 97045 29963 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పద్మనాభం తహసీల్దారుకు ప్రశంసాపత్రం



మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న తహసీల్దార్ ఆనందరావు

పద్మనాభం: పద్మనాభం తహసీల్దార్ కె.ఆనందరావు సేవలను గుర్తిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం ప్రశంసాపత్రం అందజేశారు. విశాఖపట్నం పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఆయన ఈ పత్రం అందుకోవడం ఇది రెండో సారి.

నేడు బాలగోకులం పోటీలు

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ రెండోవార్డు సంతపేట రామాలయంలో చిన్నారులకు శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి బాలగోకులం నిర్వహించనున్నారు. శ్రీకృష్ణ వేషధారణ పోటీల్లో భాగంగా ప్రథమ వర్గంలో 3 ఏళ్లలోపు చిన్నారులకు కేవలం వేషధారణ పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ద్వితీయ వర్గంలో 3 నుంచి 6 ఏళ్ల వయసు గల చిన్నారులకు వేషధారణతో పాటు వచనం, శ్లోకం.. తృతీయ వర్గంలో 6 నుంచి 9 ఏళ్లలోపు చిన్నారులకు వేషధారణ, పద్యం, వచనం, శ్లోకం ఉంటాయి. ఈ పోటీలలో పాల్గొనాలనుకునేవారు ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలలోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మూడు వర్గాల్లో మొదటి ముగ్గురికి బహుమతులు అందించనున్నారు. ఈ పోటీలలో పాల్గొనాలనుకునేవారు 89775 04205, 99087 29298, 94945 75622 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పద్మనాభం కుంతీమాధవస్వామి ఆలయంలో

పద్మనాభం: పద్మనాభంలోని కుంతీ మాధవ స్వామి ఆలయంలో శనివారం బాలగోకులం (శ్రీకృష్ణ వేష ధారణ)పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు విభాగాల్లో పోటీలు జరుగుతాయని, మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రథమ వర్గంలో మూడేళ్ల లోపు వారు వేషధారణ, ద్వితీయ వర్గంలో మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు వేషధారణతో పాటు వచనం, శ్లోకం, తృతీయ వర్గంలో ఆరేళ్ల నుంచి తొమ్మిదేళ్ల లోపు వారు వేషధారణతో పాటు పద్యం, వచనం, శ్లోక పోటీలు ఉంటాయన్నారు. నాలుగో వర్గంలో తొమ్మిది నుంచి 12ఏళ్ల లోపు వారు వేషధారణతో పాటు పద్యం, శ్లోకం, వచనం, అభినయం చేయాలని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనదలిచే వారు అదే రోజు మధ్యాహ్నం 12 గంటల లోపు పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు. మిగతా వివరాలకు 98660 67849, 99897 23359 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల సేవానిరతి



విద్యార్థులకు స్వీట్లు, స్టేషనరీ పంపిణీ చేస్తున్న సర్పంచ్ లక్ష్మి, వైస్ సర్పంచ్ రమణమ్మ

తగరపువలస: వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆనందపురం మండలం గిడిజాల జెడ్పీ హైస్కూల్లో ఇటీవల 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు వైఎస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను తన సొంత నిధులు రూ.1.10 లక్షలతో నగదు బహుమతులు అందజేశారు. ఆరుగురు విద్యార్థులకు రూ.10వేలు వంతున, 10 మంది విద్యార్థులకు రూ.5వేలు వంతున అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ షిణగం అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరాడ రాము, ఎస్.వెంకటరావు, రాము, రాంబాబు ముసలినాయుడు పాల్గొన్నారు.



పాలవలసలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న పంచాయతీ నాయకులు

- పాలవలస పంచాయతీలో పారిశుధ్య కార్మికులను వైఎస్సార్‌సీపీ నాయకులు శాలువాలతో సన్మానించి రూ.6వేల నగదు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగోతు అచ్చియ్యమ్మ, రౌతు శ్రీను, తమ్మిన అప్పలరాజు, నిమ్మల అప్పలరాజు, గురజాన సురేష్, బూర్లె గణపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.
- ఆనందపురం పంచాయతీలోని 300 మంది విద్యార్థులకు సర్పంచ్ చందక లక్ష్మి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బంటుపల్లి రమణమ్మ, చందక సూరిబాబు, అప్పలనాయుడు, పైడినాయుడు, రాముునాయుడు తదితరులు పాల్గొన్నారు.



గిడిజాల జడ్పీహైస్కూల్ విద్యార్థులకు నగదు బహుమతులు అందించిన వైస్ ఎంపీపీ శ్రీను

సర్వ మంగళకరి.. సౌందర్య రత్నాకరి



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఐశ్వర్యదాయిని.. సౌభాగ్యప్రదాయిని అయిన అమ్మవారిని మహిళలు భక్తిశ్రద్ధలతో అర్చించారు. శ్రావణ మాసం నాలుగో శుక్రవారాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం కూడా కావడంతో భీమిలిలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని త్రివర్ణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సామూహిక కుంకుమార్చనల్లో మహిళలు పాల్గొన్నారు. - భీమునిపట్నం



త్రివర్ణాలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ